BHARATH SAMACHAR DIGITAL

19, నవంబర్ 2025, బుధవారం

భారత్ సమాచార్

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు: ఎమ్మెల్యే



**భారత్ సమాచార్.నెట్, సంగారెడ్డి:** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, అసైన్మెంట్ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. భవిష్యత్తు అవసరాల కోసం ఈ భూములను పరిరక్షించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. మంగళవారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట రెయిన్‌బో మెడోస్ కాలనీలో ప్రభుత్వ భూమి వివాదంపై ఆయన క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.

డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి కొనుగోలుదారులను మోసం చేసే డెవలపర్లు, కబ్జాదారులు జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. అయితే, సొంతింటి కల కోసం ఇళ్లను కొనుగోలు చేసిన కాలనీవాసులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి ఈ స్థలాలను వినియోగిస్తామని, భూముల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు.

© 2025 Bharath Samachar